

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆలోచించి ఓటు వేయండి

కామారెడ్డి టౌన్, మే 8: రానున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 'ఆగండి కొంచెం ఆలోచించండి' అని ఓటర్లను చైతన్యం చేసే విధంగా కామారెడ్డి సిటిజన్స్ అసోసియేషన్, మహిళా వేదిక, జలసాధన సమితి, అధ్యయన వేదిక సంయుక్తంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీచేసే రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు, గత కార్యాచరణ, పోటీదారుల చరిత్ర తెలుసుకుని ప్రజలు నిర్దిష్టంగా ఆలోచించి, చర్చించి నిర్ణయించుకోవడం ప్రజాస్వామ్యమని అన్నారు. అయితే వాస్తవానికి మైకులు, ఊరేగింపులు, వాగ్దానాల వరదలు, బహిరంగసభలు, తాయిలాలు, పథకాలు, ప్రలోభాలు, ఉన్మాదాలు, విభజన వాదాలు, అరచేతిలో వైకుంఠాలు వాగ్దానాల వరదలో కొట్టుకుపోతున్న ప్రజా స్వామ్యంలో దేశం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రజల ఆర్థిక సమస్యలు చర్చకు రాకుండా ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచి ఓట్లు దండుకునే విధంగా నేటి ఎన్నికల ప్రచారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథం, సీపీఐ సీనియర్ నాయకుడు నర్సింహారెడ్డి, ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు వేణుగోపాల్, టీపీటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు రమణ, కే.శ్రీనివాస్, అంజయ్య, న్యాయవాదులు సంజీవరావు, శ్రీధర్, నరేందర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాల దృష్ట్యా..

ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి టౌన్, మే 8: అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంను రైస్‌మిల్ యజమానులు అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం 29 మంది రామిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీలు మిల్లులకు వచ్చిన తక్షణమే రైస్‌మిల్ యజమానులు సామర్థ్యం మేరకు అన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ట్రక్‌షీట్ జారీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ సజావుగా కొనసాగించాలని ఆదేశించారు. రైతుల ధాన్యం తడవకుండా రైస్‌మిల్ యజమానులు తమ వంతు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మల్లికార్జున్‌బాబు, ఇన్‌చార్జ్ మేనేజర్ నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.



ఎదురుగాలి

- జహీరాబాద్ పార్లమెంట్ గులాబీ దళంలో కలవరం
- 'కారు'కు అడుగడుగునా బ్రేకులే!
- పార్టీ మారుతున్న నేతలతో పరేషాన్
- నాయకత్వం పట్టించుకోకపోవడంతో అయోమయం

సంగారెడ్డి, మే 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల వేళ జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో బీఆర్ఎస్ కీలక నాయకులు ఒక్కొక్కరు పార్టీని వీడుతుండడంతో గులాబీ దళాన్ని కలవరపరుస్తున్నది. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్, బీజేపీలలో చేరుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్ కూడా పార్టీ మారుతున్న వారిని ఆపలేక నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఆయన మెదక్ పార్లమెంటు నుంచి అవకాశం ఇవ్వాలని నాయకత్వాన్ని కోరగా, అధిష్ఠానం మాత్రం జహీరాబాద్ పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పనిసరి పరిస్థితులలో పోటీకి దిగారని ఆయన వర్గీయులు తెలిపారు. అందుకే నాలుగైదు రోజులు ఆలస్యంగానే ప్రచారం మొదలు పెట్టిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల గుడ్‌బై

బీఆర్ఎస్ నాయకత్వం పట్టించుకోకపోవడంతో ఈ నియోజకవర్గంలోని స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు సైతం రోజుకొకరు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతున్నారు. తాజాగా కామారెడ్డికి చెందిన బీఆర్ఎస్ ముఖ్యనేత నర్సింగరావు తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరడం అభ్యర్థి అనిల్‌కుమార్‌కు పెద్ద దెబ్బ అని పార్టీ వర్గాలే భావిస్తున్నాయి. అలాగే కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం లేదు. ఈ మున్సిపాలిటీలో 20 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యం సైతం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జహీరాబాద్‌కు చెందిన మాజీ మంత్రి, దివంగత ఫరీదుద్దీన్ కుమారుడు, టీఎస్ఐడీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తన్వీర్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్‌కు మైనార్టీ వర్గం నుంచి ఎదురు గాలి తగిలినట్టేనని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదే పార్లమెంట్ పరిధిలోని అందోల్ సెగ్మెంట్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, అందోల్ మండల రైతుబంధు అధ్యక్షుడు అశోక్, రాయికోడ్ జడ్పీటీసీ మల్లికార్జున పాటిల్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్ కూడా కాంగ్రెస్‌లో చేరారు. వీరే కాకుండా నారాయణఖేడ్ సెగ్మెంట్‌లోని పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఇతర ముఖ్యనేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, హస్తం గూటికి చేరుకున్నారు. ఒకవైపు కాంగ్రెస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ ప్రచారం చేసుకుంటుండగా మరోవైపు ముఖ్య నేతలు పార్టీ మారుతుండటం ఆయనను పరేషాన్‌లో పడేస్తున్నది. వీటికి తోడు కామారెడ్డి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క బాన్సువాడ మినహాయిస్తే మిగిలిన జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి సెగ్మెంట్లలో మాజీ ఎమ్మెల్యేలు హనుమంతుషిండే, సురేందర్, గంప గోవర్ధన్‌లు పార్టీలో ఉన్నా తమ అసెంబ్లీ సెగ్మెంట్లలో క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించడం లేదన్న విమర్శలున్నాయి. ఇలా ఉండగా రెండు రోజుల క్రితం కామారెడ్డిలో కేసీఆర్ నిర్వహించిన బస్సుయాత్రకు సైతం ప్రజలను అధిక సంఖ్యలో తరలించేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితం ఎలా వుంటుందో తెలియకున్నా భారీగా ఖర్చు తప్పడం లేదని, పార్టీ నాయకత్వం నుంచి ఆర్థిక సాయం లేక నిరాశే మిగిలిందని అనిల్‌కుమార్ తన అనుచరులతో వద్ద వాపోయినట్లు తెలిసింది.

పట్టించుకోని నాయకత్వం

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ విజయం కోసం నాయకత్వం కూడా పట్టించుకోవడం లేదంటూ అనిల్ అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు రెండు, మూడు సార్లు నియోజకవర్గంలో పర్యటించారని, అధినేత కేసీఆర్ కామారెడ్డి, అందోల్‌లో మాత్రం సభలు నిర్వహించారని వారు అంటున్నారు. అదే మెదక్ పార్లమెంట్ నుంచి పోటీలో ఉన్న పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డి గెలుపు కోసం హరీశ్‌రావు అహర్నిశలు శ్రమిస్తున్నారంటూ వారు గుర్తు చేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ప్రతీ మండల సమావేశంలోనూ హరీశ్‌రావు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ నియోజకవర్గంలోనే అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ సెగ్మెంట్ వుండటం వల్లే హరీశ్‌రావు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని వెంకట్‌రాంరెడ్డి గెలుపు కోసం పని చేస్తున్నారని వారు అంటున్నారు. అదే తమ జహీరాబాద్ నియోజకవర్గంకు వస్తే ఫలితం ఎలా ఉన్నా పర్వాలేదన్నట్టు నాయకత్వం వ్యవహరిస్తున్నదని అనిల్ అనుచరులు ఆవేదన చెందుతున్నారు.





షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాచారెడ్డి ఎంపీపీ, కామారెడ్డి వైస్ ఎంపీపీలు

షబ్బీర్‌అలీ బతికున్నంత వరకు కామారెడ్డి జిల్లా పోదు

● రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

కామారెడ్డి టౌన్, మే 8: షబ్బీర్‌అలీ బతికున్నంత వరకు కామారెడ్డి జిల్లా పోదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అన్నారు. బుధవారం క్లాసిక్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డికి కేసీఆర్ చేసిన అభివృద్ధి ఏమి లేకనే జిల్లా రద్దు అంటూ ప్రజలకు అబద్ధాలను చెబుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్రాన్నే ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కోరిక మేరకు ఏర్పడిన కామారెడ్డి జిల్లాను ఎలా రద్దు చేస్తుందని ప్రశ్నించారు. కామారెడ్డికి సాగునీరు అందించే ప్రాణహిత - చేవెళ్ల పథకాన్ని మూలకు పడేలా చేసిన కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టే మాటలు మాట్లాడి వెళ్లారని అన్నారు. ఏనాడు రైతులకు పంట నష్టాన్ని అందించిన దాఖలాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేవని రెండు నెలల క్రితం అకాల వర్షాలతో రైతులు నష్టపోతే పంటలకు నష్టపరిహారం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎన్నికలు ముగియగానే రైతుల ఖాతాలో ఎకరానికి రూ.10వేలు పడతాయని అన్నారు. ముఖ్యంగా కామారెడ్డి నియోజకవర్గంలోని రైతులకు పెద్ద మొత్తంలోనే నష్టపరిహారం అందేవిధంగా కృషి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరిన బీబీ పాటిల్ అభివృద్ధి చేసింది శూన్యమని రెండు పర్యాయాలు అవకాశం ఇస్తే ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

బీఆర్ఎస్ పాలనతో విసుగుచెంది ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు

బీఆర్ఎస్ మోసపూరిత పాలనతో విసుగుచెంది ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అన్నారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో మాచారెడ్డి ఎంపీపీ నర్సింగ్‌రావు, కామారెడ్డి వైస్ ఎంపీపీ నరేష్, రాజంపేట జడ్పీటీసీ హనుమాన్లు చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్, కేటీఆర్ కాంగ్రెస్ పార్టీకి మాచారెడ్డిలో షబ్బీర్‌అలీకి జెండా మోసేవాడు ఉండడని అహంకారపు మాటలు మాట్లాడారని ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి జెండా పట్టేవాడు లేడని అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేశానని బీబీ పాటిల్ తన పది సంవత్సరాల హయాంలో ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదని అన్నారు. ఎన్నో నిధులు తిరిగి కేంద్రానికి వెళ్లిపోయాయని తెలిపారు. బీబీ పాటిల్‌కు తన వ్యాపారాల మీద ఉన్న మోజు ప్రజా సమస్యలపై లేదన్నారు. ఎప్పుడు ప్రజల్లో ఉండేవాన్ని ప్రజా సమస్యలపై అవగాహన ఉన్నవాన్ని తనకు అవకాశం ఇవ్వాలని అన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతులు చేయించాలి

● కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కామారెడ్డి టౌన్, మే 8: కామారెడ్డి మండలం గర్గుల్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతులు చేయించాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. బుధవారం శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్‌వాడీ భవనం సమీపంలో మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని, మరమ్మతుల పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో రెండు వృక్షాలు ఏపుగా పెరిగి విద్యుత్ వైర్లకు గాలివీచిన సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని తక్షణమే కొమ్మలను తొలగించాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ బావయ్య, పంచాయతీరాజ్ ఏఈ ఆదిత్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ కార్యకర్త సురేఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలపై ముందుస్తు అనుమతి పొందాలి

లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీలో నిలిచిన అభ్యర్థులు పోలింగ్‌కు రెండు రోజుల ముందు ఈనెల 12,13 తేదీల్లో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో ప్రసారానికి జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం రాజకీయపరమైన ప్రకటనలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. చివరి క్షణంలో జారీ చేసే రాజకీయ ప్రకటనలు ఓటర్లను తప్పుదారి పట్టించిన సందర్భాల్లో బాధిత అభ్యర్థులు అటువంటి ప్రకటనలపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉండదని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఆవేశపూరితంగా, తప్పుదారి పట్టించే లేదా ద్వేషపూరిత ప్రకటనలతో ఓటర్లు ప్రభావితం కాకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 324 నిబంధనను అనుసరించి ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.

48 గంటల నిశ్శబ్ద కాలం అత్యంత కీలకం

భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి పోలింగ్ రోజు ముందు 48 గంటల నిశ్శబ్ద కాలం అత్యంత కీలకమని, అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్‌లో పేర్కొన్న విధంగా పోలింగ్‌కు 72 గంటలు, 48 గంటల ముందు తప్పక పాటించాలని నిబంధనలను వివరిస్తూ సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, అబ్కారి, వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను అధికారులు, ఎస్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీంలు, వ్యయ నియంత్ర అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈనెల 13న సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియనుండగా, అంతకు ముందు 48 గంటల నుంచి ఎన్నికలు ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర నియోజకవర్గాల వారు వెళ్లిపోవాల్సి ఉంటుందన్నారు. కల్యాణ మండపాలు, మ్యారేజ్ హాల్‌లు, కమ్యూనిటీ హాల్‌లు, లాడ్జీలు, అతిథి గృహాల్లో తదితర ప్రాంతాల్లో ఇతర నియోజకవర్గాల ప్రాంతాల వారిని గుర్తించి పంపించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను మరింత పటిష్టం చేసి ఇతర నియోజకవర్గ వాహనాలు ప్రవేశించకుండా డబ్బు, మద్యం, కానుకలు వంటివి అక్రమ రవాణా జరగకుండా ముమ్మర తనిఖీ చేయాలని, 50 వేలకు పైగా నగదు, 10 వేలకు పైగా వస్తువులు రవాణాను గుర్తించి స్వాధీన పరచుకుని కేసులు నమోదు చేయాలని బృందాలకు సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టకుండా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని కలెక్టర్ తెలిపారు.



మ్యానిఫెస్టో విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యం

● కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

బాన్సువాడ టౌన్, మే 8: పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాలంటే కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. అప్‌కీ బార్ 400 పార్ నినాదంతో ముందుకు వెళ్తున్నామని, ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ ఎంపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. అనంతరం మేనిఫెస్టోను విడుదల చేశారు. ప్రతీ గ్రామంలో సీసీరోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ నిర్మాణాలు, యువతకు స్వయం ఉపాధికి రుణ సదుపాయం, మహిళా సాధికారతకు రుణ సదుపాయాల కల్పన, రైతుల కోసం కల్లాలు, తాగునీటి సమస్య పరిష్కారం, వికలాంగుల స్వాలంబనకు అవసరమైన రుణ సదుపాయం, ప్రాథమిక వైద్యం, కనీస విద్యను అందిస్తామన్నారు. ప్రజలు జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బాన్సువాడ పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షురాలు అరుణతార, ప్రభారి పెద్దోళ్ల గంగారెడ్డి, బాన్సువాడ ఇన్‌చార్జి యెండెల లక్ష్మీనారాయణ, బీబీ పాటిల్, గుడుగుట్ల శ్రీనివాస్, శంకర్‌గౌడ్, గంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

గాలివాన బీభత్సం

- జిల్లాలో అకాల వర్షానికి తడిసిన ధాన్యం
- కామారెడ్డి మార్కెట్ యార్డ్, కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- ధాన్యం తడవడంతో ఆందోళనలో రైతులు
- పలుచోట్ల ఈదురు గాలులతో పడిపోయిన రేకులు
- దోమకొండలో ట్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగు పడి అంటుకున్న మంటలు

కామారెడ్డి టౌన్/దోమకొండ, మే 8: కామారెడ్డి జిల్లాలో పలుచోట్ల బుధవారం కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. చేతికి వచ్చిన పంట దిగుబడులు నీటిపాలయ్యాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో కామారెడ్డి నియోజకవర్గంతో పాటు పలు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని పొలాల్లోని వరి ధాన్యం తడిసిపోయింది. కామారెడ్డి పట్టణంలోని గాంధీగంజ్‌కు వరి ధాన్యాన్ని రైతులు అమ్మేందుకు తీసుకువచ్చారు. వరికి తేమ శాతం కోసం ఆర బెట్టారు. ఒక్కసారిగా వర్షం కురువడం వల్ల గంజ్‌లోని వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయ్యింది. వర్షం నుంచి పంటను కాపాడేందుకు రైతులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కామారెడ్డి మండలంలోని గురు రాఘవేంద్ర రైస్‌మిల్లులోని పైకప్పు రైకులు ఈదురు గాలులకు కొట్టుకుపోవడంతో బియ్యం, వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది. మిల్లు ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు విరిగిపోయాయి. అదేవిధంగా సదాశివనగర్ మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలుచోట్ల రేకుల షెడ్లు ఎగిరిపోయాయి. దోమకొండ, బీబీపేట మండలాల్లో పెద్ద ఎత్తున గాలివాన కురువడంతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడగా, దోమకొండలో రేకులషెడ్డు కూలి పడిపోయింది. ఇలా జిల్లాలోని ఆయా మండలాలు, పట్టణాల్లో అకాల వర్షం రైతులను ఆగం చేయడమే కాకుండా ప్రజలకు సైతం ఇబ్బందులు కల్గించి ంది. అయితే గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు వాతావరణం చల్లబడడంతో కొంతమేర ఉపశమనం కలిగింది. దోమకొండలోని శివరాంమందిర్ రోడ్డులో విద్యుత్ స్తంభం విరిగి రోడ్డుపై పడింది. అలాగే పనుగట్ల వద్ద వేప చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. రైతులు తమ వరి ధాన్యాన్ని కల్లాల్లో అరబెట్టి రాశుల చేసిన ధాన్యం కుప్పలపై కప్పి ఉంచిన టార్పాలిన్ కవర్లు గాలికి ఎగిరిపడి దూరం కొట్టుకుపోయాయి. దీంతో కొన్ని గ్రామాల్లో ధాన్యంకుప్పలు తడిసి ముద్దయ్యాయి. మైచర్ వచ్చిన రైతులు తమ ధాన్యం కుప్పలు తడవకుండా ఉంచేందుకు పడరాని పాట్లు పడ్డారు. విద్యుత్ అధికారులు ఏడీఈ కిరణ్ చైతన్య, ఏఈ ప్రదీప్ కుమార్ తమ సిబ్బందితో స్తంభాలు విరిగి పడిన చోటుకు చేరుకుని మరమ్మతు పనుల్లో నిమగ్నమయ్యారు. దోమకొండ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌పై భారీ శబ్దంతో పిడుగు పడింది. తహసీల్దార్ కార్యాలయంలో గొట్టిముక్కుల రోడ్డులో ఉండటంతో అటుగా ప్రయాణించే ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వారి కళ్లముందే పిడుగుపడి ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వ్యాపించాయి. పిడుగు పడిన సమయంలో తహసీల్దార్ కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.



కామారెడ్డి మార్కెట్ యార్డ్‌లో కొట్టుకుపోతున్న వరి ధాన్యం



గురు రాఘవేంద్ర రైస్‌మిల్లులో పైకప్పు లేచిపోయి తడిసిన బియ్యం



అమర్లబండలో ఎగిరిపడిన రేకులషెడ్డు



దోమకొండలో ఎగిరి రోడ్డుపై పడిన రేకులు

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో
ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డిటౌన్, మే8: హైదరాబాద్‌లోని శ్రీమతి దుర్గాభాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణ సంస్థలో 2024-25 విద్యా సంవత్సరానికి మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు తల్లిదండ్రులు కోల్పోయిన అనాథబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ బావయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులున్నాయని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలికలు లేదా తల్లిని గాని తండ్రిని కోల్పోయిన బాలికలు, తల్లి, తండ్రి లేదా ఇద్దరు వదిలి వెళ్లిన నిరుపేద బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు, దివ్యాంగులు ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని ఆయన తెలిపారు. ప్రతీ కోర్సులో 60సీట్లు ఉన్నాయని, ఇందులో 70శాతం సీట్లు పైన తెలిపిన బాలికలకు కేటాయించడమే గాక పాలిటెక్నిక్ అర్హత ప్రవేశపరీక్ష రాయకున్నా కనీసం పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని తెలిపారు. దివ్యాంగులకు 3శాతం సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రవేశం పొందే బాలికలు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను (అనాథ బాలికలకు అవసరం లేదు), తల్లిదండ్రులు చనిపోతే మరణధ్రువీకరణ, బోనఫైడ్ సర్టిఫికెట్‌లను దరఖాస్తు జతపరిచి 15లోగా కామారెడ్డిలోని ప్రియా టాకీస్ రోడ్డులో గల బాలరక్షభవన్‌లో సమర్పించాలని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు

ఎల్లారెడ్డి, మే8: మండలంలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన 30మంది కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతాయని, అభివృద్ధి కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, నాగం గోపి కృష్ణ పాల్గొన్నారు.


● గాంధారిలో..

గాంధారి: మండలంలోని జువ్వాడి గ్రామానికిచెందిన సుమారు 50 మంది వివిధ పార్టీల నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కొరకు అందరూ కష్టపడాలని సూచించారు. భారీమెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్,మాజీ సర్పంచ్ సంగయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



చురుకుగా సాగుతున్న జాతీయ రహదారి పనులు!

● బోధన్ నుంచి భైంసా వరకు కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు ● 2025 మార్చిలోగా పనులను పూర్తి చేయాలని లక్ష్యం


మిట్టాపూర్ సమీపంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు


యంచ గోదావరి వద్ద నిర్మాణంలో ఉన్న పిల్లర్లు

నవీపేట, మే 8: జిల్లాలోని బోధన్ నుంచి నిర్మల్ జిల్లా భైంసా వరకు చేపట్టిన 161బీబీ రెండో ఫేస్ జాతీయ రహదారి నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. సంగారెడ్డి నుంచి మహారాష్ట్రలోకి అకోల వరకు ఉన్న 161 జాతీయ రహదారిని కలుపుతూ కామారెడ్డి జిల్లా మద్నూర్ నుంచి బోధన్ వరకు 161బీబీ మొదటి ఫేస్, బోధన్ నుంచి నిర్మల్ జిల్లా భైంసా వరకు రెండో ఫేజ్‌ను రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీంట్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఓ కంపెనీ సుమారు రూ.380 కోట్లతో బోధన్ నుంచి భైంసా వరకు 56.4 కిలో మీటర్ల రోడ్డు విస్తరణ పనులు రెండోఫేజ్‌లో భాగంగా కొనసాగుతున్నాయి. అలాగే మండలంలోని ఫకీరాబాద్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, యంచ, బాసర మధ్య గల గోదావరి నదిపై 12.5 మీటర్ల వెడల్పుతో 463 మీటర్ల పొడవైనా రోడ్డు బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగా నదిపై బ్రిడ్జి కోసం 11 పిల్లర్లను నిర్మిస్తున్నారు. అలాగే బాసర రైల్వే స్టేషన్ సమీపంలో ఫ్లై ఓవర్‌ను నిర్మించారు. బోధన్ నుంచి ఆచన్‌పల్లి, పెగడాపల్లి, సాటాపూర్, తాడ్‌బిలోలి, ఫకీరాబాద్, యంచ, బాసర, బిద్రెల్లి, తరోడా, దేగాం గ్రామాల మీదుగా భైంసాకు ఈ రహదారి పనులు కొనసాగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణ పనులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాంతారావు, ప్రాజెక్టు మేనేజర్ అభిమన్యు, ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ కే.జాన్ పర్యవేక్షిస్తున్నారు. వచ్చేఏడాది మార్చిలోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

2025 మార్చిలోగా పనులు పూర్తి చేస్తాం

● కాంతారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

బోధన్ నుంచి భైంసా వరకు చేపట్టిన జాతీయ రహదారి 161 బీబీ రెండో ఫేజ్ పనులను 2025 మార్చిలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించాం. ప్రస్తుతం ఫకీరాబాద్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు, గోదావరి నదిలో పిల్లర్ల నిర్మాణం, బ్రిడ్జి నిర్మాణానికి గట్టర్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా రహదారి పనులను పూర్తి చేస్తాం.

కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలి

సుభాష్‌నగర్, మే 8: ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ గురువారం ఆర్మూర్ ప్రచార సభలో పాల్గొననున్నారని డీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి కండెల సుమన్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



గ్రామాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

లింగంపేట, మే8: మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇంటింట విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో లింగంపేట మండలం నుంచి కాంగ్రెస్‌పార్టీకి అత్యధికంగా ఓట్లు రావాలని ఎమ్మెల్యే మదన్ మోహన్‌తో పాటు కార్యకర్తలు ఉపాధి కూలీలు, వ్యవసాయ కూలీలతో పాటు ప్రతీ ఇంటికి వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం లింగంపేట మండలంలోని లింగంపేట, ఐలాపూర్, నల్లమడుగు, కోమట్‌పల్లి, మెంగారం గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ అధ్యక్షతన ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలతో పేదల బతుకులు మారుతాయని ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌పార్టీకి ఓటువేసి జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నయీం, ఎల్లమయ్య, రమేష్, గంగారెడ్డి, సాయికుమార్, భాస్కర్, రామలింగంలతో పాటు నాయకులు ఉన్నారు.


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు









పల్లెల్లోనే తాగునీటి పరీక్షలు



గ్రామ పంచాయతీకి చేరిన తాగునీటి పరీక్ష కిట్టు



సుద్దులంలో మిషన్ భగీరథ స్టోరేజ్ ట్యాంక్

కోటగిరి,మే 8: తాగునీటి నాణ్యతలు తెలుసుకునేందుకు పరీక్షలను గ్రామాలలోనే చేపడుతున్నారు.అందుకు అవసరమైన కిట్లను ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసింది. నీటి పరీక్షలు ఏ విధంగా చేయాలో గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. శుద్ధి చేసిన నీటినే భగీరథ పథకంలో సరఫరా చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొన్ని గ్రామాలలో స్థానిక వనరుల నీటిని సైతం తాగునీటిగా వినియోగించుకుంటున్నారు.

● ఇదీ కోటగిరి మండలంలో పరిస్థితి

మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో బోరు బావులు, మంజీర నీటిని సైతం భగీరథ నీళ్లతో పాటు సరఫరా చేస్తున్నారు. ఇప్పటి వరకు నల్లాల ద్వారా ఇంటింటికి భగీరథ నీళ్లే వస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంటుంది. పల్లెలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. గ్రామాలలో అందుకు విరుద్ధంగా సరఫరా కొనసాగుతుంది. అక్కడక్కడ పైప్‌లైన్ లీకేజీలు, నిర్వహణ లోపాలు, స్థానిక బోరు బావుల నీరు కలిసిపోవడంతో కొన్ని గ్రామాలలో నల్లా నీళ్లను తాగునీటిగా కాకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు క్లోరోస్కోప్ కిట్లను సరఫరా చేసింది. గ్రామాలలో కలుషిత నీటి కారణంగా వ్యాధులు వ్యాపిస్తుండగా ఒక్కోసారి అతిసార వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు అస్వస్థతకు గురవుతుంటారు. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం గ్రామంలోని ప్రతి నీటి వనరును పరీక్షించేలా చర్యలు చేపట్టింది. ఆ నీరు తాగడానికి అనుకూలంగా ఉందా అనే విషయాన్ని రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఏదైనా బోరు నుంచి, మిషన్ భగీరథ పైపు నుంచి వస్తున్న నీటితో నాణ్యత లోపిస్తే ప్రత్యామ్నాయ చర్యలతో నీటిని సరఫరా చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

● వినియోగిస్తేనే ప్రయోజనం

పల్లెల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ముందు స్థానికంగా చేతి పంపులు, బోరు బావుల ద్వారా తాగునీటిని సరఫరా చేసేవారు. అప్పట్లో తాగునీటి పరీక్షలకు కిట్లు అందించగా చాలా చోట్ల నామ మాత్రంగానే పరీక్షలు జరిగేవి. నీటి పరీక్షలు చేయకపోవడంతో కిట్లలలోని రసాయనాలు వృధా అయ్యేవి. అప్పట్లో నాలుగైదు పంచాయతీలకు ఒక్కరే కార్యదర్శి ఉండగా ప్రస్తుతం పంచాయతీల సంఖ్య పెరగడం, పంచాయతీకి ఒక్కరు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎండల కారణంగా భూగర్భజలాలు తగ్గడం, ప్రాజెక్టులలో నీటి మట్టాలు పడిపోవడంతో వేసవిలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు అంచన వేస్తున్నారు. అందుకు స్థానిక వనరులను మరమ్మతు చేసుకుంటూ పైపులైన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన గ్రామాలలో కొత్తగా బోర్లు వేసేందుకు సైతం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తండాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా వ్యవసాయ పంపుసెట్లను సైతం వినియోగించుకుంటున్నారు. స్థానిక వనరులతో తాగునీటి వినియోగం పెరుగుతున్న దృష్ట్యా నీటి పరీక్షలు నిర్వహిస్తే స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసే అవకాశం ఉంది. వారంలో ఒక్కసారైనా ప్రభుత్వం అందించిన కిట్లను వినియోగించి తాగునీటి పరీక్షలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


● పంచాయతీలకు అందించిన నాణ్యత పరీక్ష కిట్లు

ప్రతీ రోజు తాగునీటి పరీక్షలు నమోదు చేయాలి



గ్రామంలో ప్రతిరోజు తాగునీటి పరీక్షలు నిర్వహించి నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. మిషన్ భగీరథ నీళ్లతో పాటు స్థానిక వనరులతో తాగునీటిని తెచ్చుకుంటే వాటిని పరీక్షించేలా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించాము. మరోవైపు గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నాము.

-ధన్‌రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ, కోటగిరి



జల్లాపల్లిలో వాటర్ ట్యాంక్

పోలింగ్ బూత్‌ల పరిశీలన



సిరికొండలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పరిశీలకులు

డిచ్‌పల్లి,మే 8: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సిరికొండ మండల కేంద్రంతో పాటు, చీమన్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసే పోలింగ్ బూత్‌లను ఎన్నికల పరిశీలకులు దీనదాస్ నిమ్జు బుధవారం పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు అసౌకర్యం కల్గకుండా అన్ని చర్యలు తీసుకొని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. పోలింగ్ శాతం పెరిగేల అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట మండల ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

'రైతు వ్యతిరేక బీజేపీని ఓడించాలి'



డొంకేశ్వర్‌లో రైతులతో మాట్లాడుతున్న కన్వీనర్ దేవరాం

డొంకేశ్వర్, మే8: రైతు వ్యతిరేక బీజేపీని ఓడించాలంటూ రైతు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలోని చాయ్ హోటల్ వద్ద కరపత్రాలను రైతులకు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ దేవరాం మాట్లాడుతూ పసుపు కనీసం మద్దతు ధర రూ.15వేల చొప్పున ఎమ్మెస్పీ జాబితాలో ఐదురోజుల్లోనే చేర్చుతామని ఐదేళ్లు గడిచిన అటు పసుపుబోర్డు గానీ ఇటు ఎమ్మెస్పీ గానీ సాధించలేదని అన్నారు. గతంలో రైతు కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రైతు ఉద్యమాలు చేసినప్పుడు పసుపుబోర్డును పసుపుకు మద్దతు ధరను తీసుకొచ్చే బాధ్యత తనదే అన్న అర్వింద్ బోర్డును మరిచిపోయి ఐదేళ్లు గడిచింది. పసుపుకు మద్దతు ధరతో పాటు పసుపుబోర్డు తీసుకురాకుంటే ఎంపీ పదవికి రాజీనామా చేసి రైతులతో కలిసి ఉద్యమిస్తానని అన్న అర్వింద్ మాట తప్పడని అన్నారు. ఎన్నికలు రాగానే పసుపుబోర్డు తెస్తానని రైతులను మోసం చేయడానికి మళ్లీ ప్రయత్నిస్తున్నాడని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాచరణ కమిటీ నాయకులు ప్రభాకర్, గంగాధర్, నర్సింగ్, ఆనంద్, రైతులు మయ్యన్న, నరేందర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



సీఎం సభకు బైకులపై బయలుదేరిన బర్దిపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు

డిచ్‌పల్లి, మే 8: మండలంలోని అన్ని గ్రామాల నుంచి రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం బైకులు, కార్లలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే 5గ్యారంటీలను నేరవేర్చి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు.


'కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి'



సీతారాంపల్లిలో ఉపాధిహామీ కూలీలలో మాట్లాడుతున్న గిరిజా షెట్కార్

దోమకండ, మే 8:ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్‌దే అని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు గిరిజా షెట్కార్ అన్నారు. బుధవారం దోమకొండ మండలంలోని సీతారాంపల్లిలో ఆమె ఉపాధిహామీ కూలీలు పనుల చేస్తున్న చోటకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీగా సురేష్ షెట్కార్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాబోయే రోజుల్లో ఉపాధి హామీ కూలీ రోజుకు రూ. 400లకు పెంచడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంలోనే కామారెడ్డి నియోజకవర్గంలో ప్రస్తుత ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ ఇళ్లను మంజూరు చేశాడని, ఇప్పటికీ ఏ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయలేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, అనంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రామస్వామిగౌడ్, విండో చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, సీతారాం మధు, అండెం శంకర్‌రెడ్డి, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, జలిగామ నాంపల్లి. నాగేంద్రవర్మ, కూలీలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నసురుల్లాబాద్, మే 8 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నసురుల్లాబాద్ మండలం, బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు సున్నం సాయిలు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఉపాధిహామీ కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హన్మాండ్లు యాదవ్, నరసింహారెడ్డి, రాములు, మహేష్, నవీన్, రాములు, సాయిలు, కార్యకర్తలు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్
రాష్ట్ర అధ్యక్షుడిగా అశోక్

డిచ్‌పల్లి,మే 8:ఆర్‌ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా డా.అశోక్ ఇటీవల ఎన్నిక కావడంతో బుధవారం మండల పద్మశాలీ సంఘం సభ్యులు అశోక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మ విద్య ఆశ్రమం గురుజీ నిర్మలనంద స్వామి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు నల్లహరి కిషన్, శ్రవణ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాసీడింగ్ కాపీలు బోగస్ అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..

● బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

ముప్కాల్, మే 8: అసెంబ్లీ ఎన్నికలకు ముందు వివిధ గ్రామాల్లో సంఘ భవనాలకు, రోడ్డు నిర్మాణ పనులకు ఇచ్చిన ప్రాసీడింగ్ కాపీలు బోగస్ అని తేలితే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బాల్కొండ ఎమ్మెల్యేవేముల ప్రశాంత్‌రెడ్డిఅన్నారు. బుధవారం రాత్రి బాల్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు, కలెక్టర్ సమక్షంలో ఈకాపీలు బోగస్ అనితేలితే అక్కడే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, బోగస్ అని తేలకుంటే నేను తెచ్చిన పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులకు సవాలు విసిరారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎప్పుడు ప్రజలమధ్య లేరని, ఒక్క రూపాయి అభివృద్ధి చేయలేదన్నారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను కడుపులో పెట్టుకొని చూసుకోవాలని, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీచైర్మన్ ఎల్‌ఎంబీ రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్,ముప్కాల్, ఎంపీపీసామపద్మవెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి, అద్దంకి దయాకర్‌రావు దిష్టిబొమ్మల దహనం



సీఎం, దయాకర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న దృశ్యం

కామారెడ్డి టౌన్,మే8: హిందూ దేవుళ్లైన శ్రీ రాముడు, సీతమ్మ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కామారెడ్డి సీఐ చంద్రశేఖర్‌రెడ్డికి అద్దంకి దయాకర్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయికిరణ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం నిర్మల్‌లో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, సీతమ్మ వారిపై, శ్రీరామునిపై మాట్లాడిన మాటలు హిందువుల మనోభావాలను కించపరిచేలా ఉన్నాయని అన్నారు.హిందూదేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అద్దంకి దయాకర్ పై తగిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తరుణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మలను విశ్వహిందూ పరి షత్, బజరంగ్‌దళ్ నాయకులు దహనం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సీఎం అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను కించపరుస్తూ మాట్లాడడం, అద్దంకి దయాకర్‌రావు హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయ కులు రాజేష్‌చారి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలను అవమానపరిచేలా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అలాగే అద్దంకి దయాకర్ హిందువుల పట్ల అసభ్యకరమైన మాటలు మాట్లాడినందుకు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా కోకన్వీనర్ వినోద్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు నవీన్, తులసీదాస్, భరత్, రాహుల్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళల ఖాతాల్లో ప్రతీయేటా రూ. లక్ష జమ చేస్తాం

● మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

బీర్కూర్, మే 8 : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే పేద మహిళల బ్యాంకు ఖాతాల్లో ప్రతియేటా లక్ష రూపాయలు జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీర్కూర్ మండలంలోని బైరాపూర్, సాంబాపూర్, మల్లాపూర్, బీర్కూర్ గ్రామాలలో పర్యటించారు. ఉపాధిహామీ కూలీలను కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్‌కుమార్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అప్పుడు పేద మహిళలకు బ్యాంకు ఖాతాల్లో ప్రతియేటా లక్ష రూపాయలు జమ చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు మాయ మాటలు చెప్పడానికి మీ దగ్గరకు వస్తారని వారి మాటలను నమ్మొద్దన్నారు. బీజేపీ వాళ్ళు జై శ్రీరామ్ అంటూ దేవుడి పేరుతో ఓట్లు వేయమని అడుగుతున్నారని విమర్శించారు. జైశ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ పేదల కోసం ఏం చేశారు...? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను ఇన్‌చార్జి మంత్రితో చెప్పి డబుల్ బెడ్ రూమ్‌లు, అభివృద్ధి పనులు బిల్లులు రాకుండా అడ్డుకుంటున్నానని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.అభివృద్ధి పనులకు తాను పార్టీలకతీతంగా సహకరిస్తానని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వరాజు, చందు,శంకర్, కాంత్‌రెడ్డి, రాములుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీబీపాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

● బీజేపీ పేట మండల అధ్యక్షుడు కోణం విఠల్



పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు

పెద్దశంకరంపేట, మే 8: జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్‌పేర్కొన్నారు. బుధవారం పెద్దశంకరంపేట పట్టణంతో పాటు మండల పరిధిలోని చీలపల్లి, కమలాపూర్, కొత్తపేట్, లక్ష్మాపూర్, టెంకటి, తదితర గ్రామాల్లో ఇంటింటికి బీజేపీకి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలబీజేపీ నాయకులు, మాజీ సర్పంచులు సూర్యప్రకాష్, అశోక్, సుభాష్, శ్రావణ్, కృష్ణ, సంగమేశ్వర్, ఆయా గ్రామాల్లో బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి పట్టణంలో వివిధ వార్డులలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో మూడోసారి మోదీని ప్రధానిగా చేయాలని, అదే విధంగా అభ్యర్థిని కూడా గెలిపించు కోవాలని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచంలోని దేశాల్లోకి ఆదర్శంగా నిలిచాయని దేశం బాగుండాలంటే కేంద్రంలో నరేంద్ర మోదీ ఉండాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల కిషన్, సతీష్, బాలయ్య, శంకర్, రాములు, పాల్గొన్నారు.

భార్య మందలించిందని.. భర్త ఆత్మహత్య



సాయిలు (ఫైల్)

బీర్కూర్, మే 8: మద్యానికి బానిసైన భర్తను మద్యం మానేయాలని భార్య మందలించింది. దీంతో మానసిక ఒత్తిడికి గురైన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామానికి చెందిన మేదరి సాయిలు (50) అనే వ్యక్తి గత కొన్నాళ్ళుగా మద్యానికి బానిసయ్యాడు. తరచూ భార్యతో గొడవ పడేవాడు. మద్యం తాగడం వల్ల ఆరోగ్యం కూడా పాడైపోయింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఫుల్‌గా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఈ విషయమై భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. ఆరోగ్యం పాడవుతుందని, మద్యం మానేయాలని భార్య తీవ్రంగా మందలించింది. దీంతో సాయిలు మానసికంగా ఒత్తిడికి గురయ్యాడు. సోమవారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిజామాబాద్ ఆసుపత్రికి రీఫర్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి సాయిలు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు రెండు రోజులు పొడగింపు

ఎల్లారెడ్డి, మే 8 : పోస్టల్ బ్యాలెట్ గడువు బుధవారంతో ముగియనుండా భారత ఎన్నికల సంఘం రెండు రోజులు పొడిగించి నట్లు ఎల్లారెడ్డి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నే ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగిం చుకుని వారు నేడు, రేపు వినియోగించు కోవాలని పేర్కొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత



సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్‌ఐ

ఖిల్లా, మే 8: వివిధ కారణాలతో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను మూడవ టౌన్ ఎస్‌ఐ ఎల్.ప్రవీణ్ బుధవారం బాధితులకు అప్పగించారు.పోగొట్టుకున్న సెల్‌పోన్ల వివరాలను సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసున మోదు చేసుకుని పోలీసు శాఖలో అమలవుతున్న సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బుధవారం ముగ్గురు బాధితులకు సెల్‌ఫోన్లను అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మంథనిలో బీటీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



మంథనిలో బీటీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన వీడీసీసభ్యులు

ఆర్మూర్‌రూరల్, మే8: ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో బుధవారం బీటీరోడ్డు నిర్మాణ పనులను వీడీసీసభ్యులు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలోని యాదవ సంఘ భవనం నుంచి శ్రీ రంగనాయకుల స్వామి ఆలయం వరకు మెయింటెనేన్స్ ఆఫ్ రూరల్ రోడ్స్ నిధులు రూ.85 లక్షలు మంజూరయ్యాయి. ఈ రోడ్డుతో బీటీరోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఏఈ నితిష్, పుట్టింటి శ్రీనివాస్‌రెడ్డి, కొండ ముత్యం, వీడీసీసభ్యులు దేవగంగారాం, బూస మల్లయ్య, భూపతిరెడ్డి, నవీద్, తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో విరిగి పడిన వృక్షం



డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి, మే 8: మంగళవారం ఈదురు గాలులతో డిచ్‌పల్లి మండల కేంద్రంలో జియో షోరూం ఎదుట వృక్షం విద్యుత్ వైర్ల కు ఆనుకొని వృక్షం నేలకొరిగి 48గంటలు దాటిన సిబ్బంది తొలగించ లేదు. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ప్రమాదకరంగా పడిన చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఆర్మూర్‌లో..

● చిరిగిన ఫ్లెక్సీ తొలగింపు

ఆర్మూర్‌టౌన్ , మే8: మున్సిపల్ పరిధిలోని భవంతులపై ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలను బుధవారం మున్సిపల్ సిబ్బంది చిరిగిన ఫ్లెక్సీలను తొలగిం చారు. 'ఆంధ్రజ్యోతి'లో 'చిరిగిన ఫ్లెక్సీలతో పొంచి ఉన్న ప్రమాదం' అన్న కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి.. వాటిని తొలగించారు.

భానుడి భగభగ

● బయటకు రాని జనాలు ● నిర్మానుష్యంగా రోడ్లు

భీమ్‌గల్ రూరల్, మే 8: ఉదయం 8 నుంచే భానుడి భగభగలతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధ్యా న్నం అయ్యిందంటే చాలు రోడ్లన్ని నిర్మానుషంగా మారుతున్నాయి. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో జనాలు ఊపిరిపీల్చుకున్నారు. భుధవారం ఉదయం నుంచే మళ్లీ భానుడి తన ప్రతాపాన్ని చూపెడుతుండడంతో జనాలు అల్లాడారు. భుధవారం భానుడి భగభగలకు భీమ్‌గల్ మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్లన్ని జనాలు లేక నిర్మానుషంగా మారాయి. జనాలు ఇళ్లను విడిచి బయటకు రావడం లేదు.



నిర్మానుష్యంగా మారిన భీమ్‌గల్ మున్సిపాలిటీ రోడ్డు

కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతోంది : కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్



ఖేడ్‌లో సురేష్ షెట్కార్ సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

నారాయణఖేడ్, మే 8: కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ రోజురోజుకూ పెరుగుతుందని జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ అన్నారు. బుధవారం ఖేడ్‌లోని ఆయన నివాసంలో ఆయనతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా జడ్పీ ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్‌ల సమక్షంలో పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో ఖేడ్ పట్టణానికి చెందిన దర్గా మజీద్ కమిటీ అధ్యక్షుడు హాశంఅలీ, నాయకులు లతీఫ్‌సేట్, సలీం, అమేర్‌లతో పాటు వెంకటాపూర్, రాంతీర్థ్, నాగూర్.బి, పుల్‌కూర్తి, తడ్కల్ గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది నాయకులు తమతమ అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా షెట్కార్ మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్ల బీజేపీ హయాంలో పెరిగిన ధరలు, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటు పరం, నల్ల చట్టాలు, హామీల విస్మరణతో ప్రజలు విసుగు చెందారన్నారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందన్నారు. అందువల్ల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు.

ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ చలవే..

నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడం కోసం చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిందేనని టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఖేడ్ మండలం పంచగామ, రుద్రారం గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. అందువల్ల ఉపాధి హామీ కూలీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినోద్‌పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

ANNEXURE -2

This may be published in Newspaper and TV from the day following the last date for withdrawal of candidate and upto two days before the date of poll

Format C-1

(For Candidate to publish in newspaper, TV)

Declaration about criminal Cases

(As per the judgment dated 25th September,2018,of Hon'ble Supreme Court in WP (Civil)No.536 of 2011(Public Interest Foundation &Ors.Vs Union of India &Anr.)

Name and Address of Candidate : **BheemraoBaswanthRaoPatil (B. B. Patil)**
H.No.1-10/1,BC Colony,Sirpur village,
Dongli Mandal, District Kamareddy,
Telangana-503309

Name of Political Party : **BharatiyaJanata Party**

*Name of Constituency : **5-ZAHEERABAD**

I **BheemraoBaswanthRaoPatil**,a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SI. No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Sections(s) of Acts Concerned and brief description of offence(s)
1	**JMFC COURT GURUGRAM HARIYANA**	**NACT/5714/2022**	**Pending**	**S. 138 R/W Section 141 & 142 of Negotiable Instrument act. Failed to pay the amounts due against the dishonored cheques.**
2	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7255/2014**	**Writ Petition 874/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961. Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
3	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7256/2014**	**Writ Petition 875/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
4	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7260/2014**	**Writ Petition 840/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
5	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7261/2014**	**Writ Petition 464/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
6	**VII Judicial Magistrate F.C. Aurangabad.**	**SCC/7262/2014**	**Writ Petition 463/2019 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
7	**VII Judicial Magistrate F.C. Aurangabad.**	**SCC/7263/2014**	**Writ Petition 876/2019 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
8	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad.**	**SCC/7288/2014**	**Writ Petition 634/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
9	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7289/2014**	**Writ Petition 847/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
10	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7290/2014**	**Writ Petition 848/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
11	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7291/2014**	**Writ Petition 846/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
12	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7292/2014**	**Writ Petition 837/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
13	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7293/2014**	**Writ Petition 845/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
14	**XV Judicial Magistrate First Class Aurangabad.**	**SCC/7343/2014**	**Writ Petition 843/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
15	**XV Judicial Magistrate First Class Aurangabad.**	**SCC/7344/2014**	**Writ Petition 873/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
16	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7345/2014 .**	**Writ Petition 842/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
17	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7346/2014**	**Writ Petition 841/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
18	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7347/2014**	**Writ Petition 877/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
19	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7348/2014**	**Writ Petition 844/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**

(B) Details about cases of conviction for criminal offences

SI. no.	Name of Courtand date(s) of order(s)	Description of offence(s) and punishment imposed	**Maximum punishment imposed**
1	**SDJM PORAHAT CHAIBASA 05/09/2017**	**a) Failed to display notices showing abstract of act and rules (Breach of rule 22(b)** **b) Failed to rectify irregularities in the inspection reports and reports compliance (Breach of rule 26B(2)** **c) Failed to issue wages slip (Breach of rule 26(2)** **d) Failed to maintained register of muster rule in form V (Breach of rule 26(5)** **e) Failed to maintained the register of overtime inform IV (Breach of rule 25(2)**	**Fine Rs. 1,000/-**
2	**SDJM PORAHAT CHAIBASA 30/07/2013**	**Breach of rule rule 8 (1)(i), Breach of Rule 8(1)(ii), Breach of Rule 8(1)(iii), Breach of Rule 8(1)(iv), Breach of Rule 12(a), Breach of Rule 21 read with Sec. 25, Breach of Rule 5, Breach of Rule 3, Breach of Rule 4, Breach of Rule 19(3), Breach of Rule 5A**	**Fine Rs. 2,100/-**

- In the case of election to Council of States or election of Legislative Council by MLAs,mention the election concerned in place of constituency.